ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 311 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 05 నవంబర్ 2024



# సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల పక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్యకు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా. ఏ.శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ నియమితులయ్యారు.



# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెంఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

**రాంచీ,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రధాని మోదీ చాయిబసలో నిర్వహిం చిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తా మన్నారు. కాంగ్రెస్ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని వివరాలు 2లో

- ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్
- మద్దతుగా బిఆర్ఎస్ నేతల ఆందోళన
- హరీష్ రావు తదితరుల అరెస్ట్
- అరెస్ట్‌లను ఖండించిన కెటిఆర్ తదితరులు



# పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, వివరాలు 2లో

# నేడు నగరానికి వస్తున్న రాహుల్

- 400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్
- కులగణనపై చర్చించే ఛాన్స్




# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




## ప్రజలపై భారం పడకుండా
# ఆదాయం పెంపు

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి ఆదేశం



**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి.. ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని వివరాలు 2లో

# యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**ఖమ్మం,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ వివరాలు 2లో

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నవంబర్ 5 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాల కోసం రేపటి నుంచి వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. కాగా, ఈ ఏడాది మే 20వ తేదీ నుంచి జూన్ 2వ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్షలు నిర్వహించి ఇప్పటికే ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఏడాది ఇది రెండో నోటిఫికేషన్ కావడం గమనార్హం.

## 8న యాదాద్రిలో సిఎం రేవంత్ పూజలు

**- అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర**

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

## ఆదాయా మార్గాలపై ప్రభుత్వం దృష్టి

**- భట్టి నేతృత్వంలో ఉపసంఘం భేటీ**

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి. రాష్ట్రంలో ఆదాయం తగ్గడంతో పాటు అప్పులు పెరుగుతున్నాయి. అలాగే పథకాల అమలుకు కూడా నిధులు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో రాబడి పెంచుకునే మార్గాలపై అన్వేషిస్తున్నారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ ఆదాయం భారీగా పడిపోయింది. కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గాయి. ఈ క్రమంలో ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

## డిసెంబర్ 19 నుంచి 29 వరకు పుస్తక ప్రదర్శన

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో 37వ పుస్తక ప్రదర్శన తేదీలను నిర్వాహకులు ఖరారు చేశారు. డిసెంబర్ 19 నుంచి 29 వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పుస్తక ప్రదర్శన సొసైటీ వెల్లడించింది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ సి కోదండరాం, పుస్తక ప్రదర్శన సలహాదారు ఆచార్య రమా మెల్కోటె, సీనియర్ జర్నలిస్ట్ కె. రామచంద్రమూర్తి తదితర పలువురు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన లోగోని ఆవిష్కరించారు. ప్రదర్శనలో మొత్తం 300 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.

## సాంకేతకి సమస్యతో ఆలస్యంగా మెట్రో ప్రయాణం

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎల్బీనగర్–మియాపూర్ మెట్రో మార్గంలో సాంకేతిక సమస్య కారణంగా రైళ్లు నెమ్మదిగా నడిచాయి. విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో సాంకేతిక సమస్య వచ్చిందని మెట్రో అధికారులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైళ్ల ఆలస్యంతో స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగింది.

## యువతిపై ప్రమోన్మాది దాడి

**- గాయాలతో యువతి ఆస్పత్రికి తరలింపు**

**మెదక్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రేమించడం లేదని యువతిపై ఓ ప్రమోన్మాది కత్తితో దాడికి దిగాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగింది. యువతిపై ప్రేమోన్మాది ఇక్కడే దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం యువతిని హైదరాబాద్‌కు తరలించారు. ఆమె ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసేందుకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన వ్యక్తి బెంగళూరుకు చెందిన యువకుడు చేతన్ అలియాస్ కిరణ్ అని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. దుండగుడి కోసం గాలిస్తున్నారు.

## కాళోజీ వర్సిటీలో హోమియో ఎండి

**- దరఖాస్తులను ఆహ్వాంచిన వర్సిటీ**

**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీలో ఎండీ హోమియో కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 2024–25 విద్యాసంవత్సరానికి గానూ మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నవంబర్ 10 సాయంత్రం 6 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం వెబ్ ఆప్షన్ల నమోదు కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. వెబ్ ఆప్షన్ల నమోదు తర్వాత మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్నారు. దరఖాస్తుతో పాటు తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చని తెలిపారు.

## జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం–కాంగ్రెస్–ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం–కాంగ్రెస్– ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళు ్ల, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే సీతా సోరెన్‌ను అవమానించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మహిళలను కించపరిచిందన్నారు. జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతను రిక్రూట్‌మెంట్ మాఫియాకు అప్పగించి.. పేపర్ లీక్‌లతో వారి భవిష్యత్తు నాశనం చేస్తోందని మోదీ మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కూడా కాంగ్రెస్ ఆలోచించలేదని.. ఈ పని ఎన్డీయే చేసిందన్నారు.

## పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దుతగా వచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాంట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

## నేడు నగరానికి వస్తున్న రాహుల్

- **400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్**
- **కులగణనపై చర్చించే ఛాన్స్**



**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్ రానున్నారు. బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ష్ట్రంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచి పోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపు

(మొదటి పేజీ తరువాయి)

భట్టి విక్రమార్క ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఎ÷–లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే

- **తప్పదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం**
- **మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శిచారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ తాత్సారం..

**● పంట నష్ట పరిహార డబ్బులు తక్షణమే చెల్లించాలి ● తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి మధు డిమాండ్**



**బయ్యారం,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**అకాల వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంట నష్టపరిహారం డబ్బులను తక్షణమే రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నష్ట పోయిన రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేశామని అక్టోబర్ నెలలో ప్రకటించిన నేటి వరకు పంట నష్టపోయిన రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి దసరా పండుగ రోజు రైతుల ఖాతాలోనే డబ్బులు జమ అయ్యాయని ప్రకటించి, నేటి వరకు కూడా రైతులకు డబ్బులు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా రైతు నష్టపోవాలా అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు అరా కోరాగా డబ్బులు వేసి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం ఆలోచిస్తుందని అందువల్లనే మండలంలో 20 శాతం మంది రైతులకు కూడా పంట నష్టపోయిన డబ్బులు అందలేదని ఆయన అన్నారు..రైతులు సంబంధిత అధికారులను పంట నష్టపరిహార డబ్బుల గురించి అడగగా డబ్బులు పడతాయని సమాధానం ఇస్తున్నారే తప్ప ఎప్పటి వరకు తమ ఖాతాలో జమవుతాయో తేల్చి చెప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మండలంలో నష్టపోయిన రైతుల ఖాతాల్లో పంట నష్టపరిహారం డబ్బులు జమ అయ్యే విధంగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్(ఎఫ్.ఏ.సి)గా ఎవి.నరేంద్ర రాజు



**బయ్యారం,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్(ఎఫ్.ఏ.సి) గా ఎ.వి.నరేంద్ర రాజు జూనియర్ లెక్చరర్ (తెలుగు) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు. బయ్యారం మండలంలో జెడ్పీఎస్ఎస్ పదవ తరగతి 1993 -94 విద్యాభ్యాసం చేసి ,2006లో జూనియర్ అసిస్టెంట్ కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొంది,2014 జూనియర్ లెక్చరర్(తెలుగు) ప్రమోషన్ పొంది, 2024 సం,,లో జనరల్ ట్రాన్స్ఫర్ లో బదిలీపై బయ్యారం జూనియర్ కళాశాలకు వచ్చినట్లు తెలిపారు.గతంలో ప్రిన్సిపల్ గా పని చేసిన ఏ.వీరస్వామి 2024 ఆగష్టు నుండి అక్టోబర్ 31 ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు.నరేంద్ర రాజు తండ్రీ ఎ.భీమరాజు బయ్యారం మండలంలో జెడ్పీఎస్ఎస్ నందు గ్రేడ్ 1 తెలుగు పండిట్ టీచర్ గా ఉద్యోగం చెసి, ప్రమోషన్ పొంది జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహించారు.భీమరాజు ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మరణించిడంతో కారుణ్య నియమకాల క్రింద ఉద్యోగం వచ్చిందని తెలిపారు. దీనితో బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు. నూతనప్రిన్సిపల్ (ఎఫ్.ఏ.సి)గా బాధ్యత లు చేపట్టిన సందర్భంగా తోటి అధ్యాపక బృంధం అభినందించారు.

## ప్రభుత్వ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనే ఎన్యుమరెటర్లకు శిక్షణ సదస్సు



**పరకాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇన్చార్జి కమిషనర్ సుష్మా ఆధ్వర్యంలో ఎన్యుమరెటర్లు గా నియమతులైన ప్రభుత్వ ఉద్యోగులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, ఎం ఈ పి ఎం ఏ ఆర్పీలకు, అలాగే సూపర్వైజర్లకు ఇట్టి సర్వేలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలపై పాటించవలసిన నియమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సర్వే కోసం ప్రభుత్వ రూపొందించిన 75 ప్రశ్నల పాఠం పైన కున్నంగా డిప్యూటీ స్టాటేస్టికల్ అధికారి శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ.. కుటుంబ సమాచార సేకరణలో పాల్గొనేవారు సౌమ్యత పాటించాలని, వారి నుండి సమాచారాన్ని స్వీకరించే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వారి నుండి బలవంతంగా సమాచారాన్ని సేకరించవద్దని, వారి సమ్మతితో సమాచారాన్ని సేకరించాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సమాచారాన్ని రాయాలని, పూర్తి ప్రశ్న నియమాల్ని అనుసరించి ప్రతి కాలం నందు సమాచారాన్ని సమయంతో సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు.

## సర్పంచుల బిల్లుల కోసం తరలి వెళ్తున్న మాజీ సర్పంచుల అరెస్ట్!



**పరకాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**గత కొంతకాలంగా పెండింగులో ఉన్న సర్పంచ్ల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి హైదరాబాద్కు తరలి వెళ్తున్నా మమ్ములను అడ్డుకొని, పోలీసులు స్టేషన్ కు తరలించారని, ముమ్మాటికి తమ హక్కులను కాల రాయడమే అని మాజీ సర్పంచులు వాపోయారు. తాము తమ సర్పంచ్ పదవి కాలంలో గ్రామ అభివృద్ధి కోసం పనులు చేసే అప్పుల పాలయామని, గ్రామంలో మన ఊరు మనబడి మన పిల్లల కోసం భవిష్యత్తు కోసం క్లాస్ రూమ్ డ్రైవింగ్ హాల్, సీసీ రోడ్స్, అంతర్గత లైటింగ్స్ తదితర పనులకు 50 నిధులతో బంగారం, భూములు తాకట్టుపెట్టి పనులు చేశామని, వీటిపై బిల్లుల మంజూరు కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి హైదరాబాదు తరలి వెళ్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అయినా తమ బిల్లును చెల్లించడం లేదని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సాంబశివరెడ్డి, నడి కూడా సర్పంచ్ ఊర రవీందర్, పులిగిల్ల సర్పంచ్ సదానందం ముస్తాలపెల్లి సర్పంచ్ రవీందర్ మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్యారంటీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**● కురవి అంగడి సెంటర్లో రైతులకు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ● మానుకోట బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ ప్యానెల్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్..**



**కురవి (నవంబర్ 04/పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అంగడి బజార్ లో చేపట్టారు సంతకి వచ్చిన రైతులతో భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపిలో అన్ లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసి భారతీయ జనతా పార్టీలో చేర్పించారు ఈ సందర్భంగా బిజెపి మానుకోట మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రైతులు ప్రజలు చేయడానికి ఎంతో ఉత్సాహం చూపుతున్నారని అన్నారు గ్రామాలలో యువత భారతీయ జనతా పార్టీకి ఎక్కువగా మొగ్గ చూపుతున్నారని ఒక్కొక్క కార్యకర్త 100 మందిని భారతీయ జనతా పార్టీలో చేర్పించి క్రియాశీలక సభ్యుడుగా మారుతున్నారని అన్నారు. గ్రామాల్లో మహిళలు కూడా బిజెపి పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. బిజెపిలో చేరాలనుకునే కార్యకర్తలు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలు కావాలని కోరారు. 6 గ్యారంటీ ల పేరు చెప్పి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను గాలికి వదిలేసి రాష్ట్ర ముఖ్యమంత్రి గాలి పర్యటనలు చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మాజీ సర్పంచుల అరెస్టు ప్రజాస్వామికమని అన్నారు. వెంటనే మాజీ సర్పంచ్ ల యొక్క బిల్లులు విడుదల చేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొణతం పెంటయ్య. డోర్నకల్ నియోజకవర్గం కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, కురవి మండల అధ్యక్షులు శ్రీ రామోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి వీరన్న నాయక్ , కొణతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం...



**కరీంనగర్ టౌన్ , నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకుకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పత్తి మధు బాబు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంకు ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సమావేశంలో కరీంనగర్ నియజకవర్గ అధ్యక్షులు కాసారపు ఎల్లయ్య గౌడ్, నగర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తిప్పారపు ఆంజనేయులు, మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు పోచంపల్లి కుమారస్వామి, చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు మొర భద్రేషం మరియు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, నియోజకవర్గ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ నవంబర్ 20వ తేదిన గాంధీభవన్లో జరిగే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను మరియు కాంగ్రెస్ సేవాదళ్ వర్కింగ్ కమిటీ సమావేశమునకు ఉత్సాహంగా సేవాదళ్ మిత్రులు నాయకులు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా నాయకులు కోరారు, ఇట్టి సమావేశంలో సిద్దిపేట జిల్లా యంగ్ బ్రిగెట్ జిల్లా అధ్యక్షులు గడ్డం ప్రవీణ్ రెడ్డి, అధ్యక్షులు గరిపెల్లి రవీందర్, పలు మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మాలల సభను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు

**● మాల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ అర్ష మల్లేశం..**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం మాలల ఐక్యత అభివృద్ధి సభకు ఉమ్మడి కరీంనగర్ లో పద్మనాయక కళ్యాణ మండపం లో జరిగిన సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మాలలు మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదలని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ ఆర్ష మల్లేశం తెలిపారు. మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఈసారి జనార్ధన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో సభ జరిగిందన్నారు.సోమవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో డిసెంబరు ఒకటిన జరిగే భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు, ఉద్యోగులు న్యాయవాదులు, మేధావులు ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు . మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ కన్వీనర్ ,కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ జరుగుతుందన్నారు ఈ మీడియా సమావేశంలో మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు నక్క రాజయ్య, మేడి రాజ వీరు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ నల్లాల కనకరాజు, కుక్కల లక్ష్మీరాజం, సీనియర్ మాల సంఘాల నాయకులు మొగు రం.రమేష్, రొడ్డ శ్రీనివాస్, దాసరి దశరథం, మద్దెల రాజేందర్, బైరం కుమార్, ఎలా దాసరి లింగయ్య, తీగుట్ల రమేష్ కుమార్, నాయిని అంజయ్య, గట్టపల్లి మల్లయ్య, గంటల మహేందర్, బిట్ల రవికుమార్ లు పాల్గొన్నారు



## సమగ్ర సర్వేపై సిబ్బందికి తహశీల్దార్ దిశా-నిర్ధేశం



**బయ్యారం,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం మండలం లో సమగ్ర సర్వేపై సోమవారం ప్రభుత్వ ఉపాద్యాయులకు , పంచాయతీ ,వెలుగు ,అంగన్ వాడి సిబ్బందికి తహశీల్దార్ బి.విజయ్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే లో కుల,ఆర్థిక,సామాజిక ఇతర అంశాలపై సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.సర్వేలో తీసుకోవల్సిన అంశాలను దృష్టిలో పెట్టుకొని విధుల నిర్వహణలో అలసత్వం లేకుండా ఈ నెల 24 వరకు ఒక్కో ఎమ్యూనేటర్ 150 కుటుంబాల కు సర్వే చేయాలని కోరారు.మండలం సర్వే ప్రశాంతంగా నిర్వహించి, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి , ఎమ్ఇఓ దేవేంద్రాచారి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మండలంలోని దుర్శేడ్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం ప్రారంభించారు. దుర్శేడ్ గ్రామంతో పాటు మొగ్దుంపూర్, చామనపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్లు తోట తిరుపతి, పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టుకు ఘన సన్మానం



**చిట్యాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం విలేకరికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు తీసుకున్న సందర్భంగా చిట్యాల ప్రెస్ క్లబ్ (2)ఆధ్వర్యంలో ఐలయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ టు అధ్యక్ష కార్యదర్శులు బుర్ర రమేష్ కట్కూరి శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన ఐలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ (2) ఉపాధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్ ,గుర్రపు రాజమౌళి, గుర్రం తిరుపతి కట్టుకూర్ రాజు నేరెళ్ల ఓదెలు కట్కూరు మొగిలి ,సురేష్ పాముకుంట్ల చందర్, మైదం మహేష్, జన్నె యుగంధర్, సిపిఐ ఎమ్.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ

**కరీంనగర్ టౌన్, నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ డీఎంహెచ్వోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంకటరమణ గతంలో వరంగల్ జిల్లాలో డీఎంహెచ్వోగా పనిచేశారు. ప్రస్తుతం ఇన్చార్జి డీఎంహెచ్వోగా పనిచేస్తున్న సుజాత హైదరాబాద్ వెళ్ళనున్నారు. ఆయన వెంట వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సీ ఉప వర్గీకరణ చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని ఎస్సీ ఉప వర్గీకరణ అనే అంశంపై జరిగే చర్చా కార్యక్రమంలో సహచర దళిత శాసనసభ్యులు ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను పరామర్శించిన చల్మెడ...



**కరీంనగర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి గంగుల లక్ష్మీ నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ని సోమవారం కరీంనగర్ లో వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

# ప్రమాణస్వీకార మహోత్సవానికి అందరూ ఆహ్వానితులే...

**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 4 (పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాతొర్రూరు మండల కేంద్రంలోనివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకార ఏడవ తేదీ గురువారం జరగనున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ మహోత్సవానికి విచ్చేయుచున్నముఖ్యఅతిథిలు రాష్ట్ర సమాచార రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. మహబూబాబాద్ ఎంపీ పారిక బలరాం నాయక్. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్. పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్చందర్ రెడ్డి. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రముఖులంతా హాజరుకానున్నారు.నవంబర్ 7వ తేదీ (గురువారం), ఉదయం 11.00 గంటలకు కార్యస్థలం వ్యవసాయ మార్కెట్, తొర్రూరు,మహబూబాబాద్. జిల్లా. ఆహ్వానిస్తున్న వారు హనుమాండ్ల తిరుపతి రెడ్డిచైర్మన్ – ఏఎంసీ – తొర్రూరు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు డా,రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట ప్రతినిది,04(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణానికి చెందిన బొలుగొడ్డు సుకన్య – కుమారస్వామి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ – రమ్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీజేవైఎం అచ్చ దయాకర్ , యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, బీజేపీ నాయకులు సామల ప్రవీణ్ ,యువ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమ భవాని శంకర్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులతో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు...

**● పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...**



**కరీంనగర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మానేరు హోటల్ ప్రక్కన గల ఇంటిగ్రేటెడ్ ఎస్సీ బాలుర హాస్టల్ లో జిల్లా/ నగర కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్, పద్మాకర్ రెడ్డి,బోనాల శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...

**● జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు**




**జమ్మికుంట, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నాడు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జమ్మికుంట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని %మీఎూ% (మినిమం సపోర్ట్ ప్రైస్) ధరకు (500) రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే (500) రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా (500) బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కానీ వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నకి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు.జీడి మల్లేష్ కోరే రవీందర్ పల్లపు రవి మేక సుధాకర్ రెడ్డి ఇటికాల స్వరూప మోడం రాజు బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ ఏ.రామస్వామి ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ యాంసాని సమ్మయ్య ఏ. సృజనశ్రీ పాల్గొన్నారు.

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో చాప పిల్లల పంపిణీ

**● సిఎంఆర్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కోరం**



**బయ్యారం, నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పర్యటన,పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో బాదితులకు సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం బయ్యారం పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా చెరువులో చేప పిల్లలను వదిలి అనంతరం ఆ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు రావాలన్న వారి అభివృద్ధి మెరుగు కావాలన్నా మొదటి అడుగు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. పేద నిరుపేద కుటుంబాలను ఈ శాఖకు సంబంధించిన సొసైటీలో భాగస్వామ్యం చేయాలని వారి అభివృద్ధికి ప్రణాళికలు రక్షించాలని సంబంధిత సొసైటీ మరియు శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తగూడెం గ్రామంలో పూనెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించారు.బయ్యారం మండలం గీత కార్మికుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందచేశారు. గీత కార్మికులు మండలంలో 200 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని వృత్తి నిర్వహిస్థున్నారు. ఏజేన్సీ ప్రాంతంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుండి ఎటువంటి నష్ట పరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు సేఫ్టి పరికరాలు ఇప్పించి ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు.అనంతరం కొత్తపేటలో ఐకెపి ఆధ్వర్యంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించారు.ఈ మద్య కాలంలో కోట్ల రూపాయలు నిరుపేదల నుండి తీసుకొని ఉడాయించిన, కైరంకొండ గణేష్, రామసహాయం జానకి ల వద్ద నుండి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యే ఎదుట బాదితుల ఆవేధన వ్యక్తం చేశారు. అందరికి న్యాయం జరిగేలా చూస్థామని బాదితులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, తహాశీల్దార్ బి.విజయ, ఎంపిడిఓ విజయలక్ష్మి,ఏపిఓ నర్సింహారావు,నాయకులు తిరుమల ప్రబాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్,వెంకటపతి, వేల్పుల శ్రీను, పగడాల శ్రీనివాస్, సత్యనారాయణ, ఆకుల శ్రీను,మత్సకారుల నాయకులు, వెలుగు సిసి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# విలీన గ్రామాలకు తాగునీటి కోసం 147 కోట్లతో అమృత్ పథకం ద్వారా చేపట్టిన శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమృత్ – 2 పథకం కింద రూ.147 కోట్లతో విలీన గ్రామాలకు త్రాగు నీరు అందించుటకు చేపట్టనున్న పనులకు ఎల్ఎండి సమీపంలోని ఫిల్టర్ బెడ్ వద్ద శంఖుస్థాపన,భూమిపూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేయర్ సునీల్ రావు, మరియు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ లో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు అమృత్–2 లో భాగంగా రూ.147 కోట్లు మంజూరవ్వడం జరిగిందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 40 శాతం కాగా, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, నగరపాలకసంస్థ వాటా 10 శాతంగా ఉందన్నారు.పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ గతంలోనే పూర్తయిందని పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు శ్రద్ధవహించి ప్రజలకు తాగునీటిని అందించేలా కృషిచేయాలని కోరారు.

# శ్రీమంతం కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి...



**కరీంనగర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం డివిజన్లోని బస్తీ దవాఖాన లో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హసీనా మొహమ్మద్ అద్వర్యంలో నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి కరీంనగర్ రూరల్ మాజీ జెడ్పిటిసి ప్రమల్ల లలిత కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ హాజరై చీరలు పసుపు కుంకుమ పూలు పండ్లు తో శ్రీమంతం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ ఇన్చార్జి కులగాని అనిల్, 20వ డివిజన్ ప్రెసిడెంట్ ఏ. వేణు, అనూష, మమత, పద్మ, కవిత, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారులతో విచారణ కమిటీ వేయండి...

**● జాప్యం చేయకుండా తక్షణ విచారణ జరిపించండి**

**● జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌కు వినతి...**





**కరీంనగర్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధి నిధులు కేటాయించాలని మాట్లాడితే కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ మేయర్ యాదగిరి సునీల్ రావు, 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ ను అవమానించిన సంఘటనపై, ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తనను చులకన చేస్తూ మాట్లాడిన సంఘటనపై తక్షణమే విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తో కలిసి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ కు సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలిసి వినతిపత్రం అందించారు. రెండు సంఘటనలలో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు అధికారికంగా పెద్ద ప్రోటోకాల్ కలిగినటువంటి వ్యక్తులు కాబట్టి సీనియర్ ఐఏఎస్ అధికారులతో కూడిన విచారణ కమిటీ చే పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి, పారదర్శకంగా విచారణ చేయిస్తారని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు శ్రీనివాస్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

**● సిపిఎం మండల కార్యదర్శి అల్వాల సత్యవతి**

**గార్ల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి కోరారు. సిపిఎం కార్యాలయం లో వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశం లో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక సర్వే ను సమగ్ర సమాచారం ప్రకారం నిర్వహించాలన్నారు.ఈ నెల 4 వ,తేదీన ఖమ్మం లో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సభలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మండల నాయకులు గడ్డిపాటి రాజారావు,అంబటి వీరాస్వామి,ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి,భాగం లోకేశ్వరావు,చింత మౌనిక,చింత బాబు తదితరులున్నారు.



# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం




**బయ్యారం, నవంబర్ 4(పిసిడబ్ల్యు న్యూస్):** పేదల రాజ్యం కోసం సాగిన మహోత్తర విప్లవ పోరాటంలో అమరత్వం పొందిన అమర వీరులను స్మరించు కుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు అమర వీరుల వారోత్సవాల లో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపాలైన కాచన పల్లి స్థూపం, నైజాం రజాకార్ల చేతిలో అమరులైన బండ్లకుంట అమరవీరుల స్థూపం పై తుడుం రామయ్య స్తూపాలపై కామ్రేడ్ ఉమ్మ గాని సత్యం, జక్కుల యాకయ్య, పూజలు లచ్చయ్య లు జండాలు ఎగురవేయగా ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద)మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ భూమి కావాలని ,పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పాడాలనే లక్ష్యంతో దేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాది మంది భరత మాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు. వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకు వెళ్ళడా నికి ప్రతి ఒక్కరు ప్రతిన బునాలని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం దేశ ప్రజల సార్వభౌమత్వాన్ని దేశ సర్వ సంపదలను అప్పుల పాలు చేశారని అన్నారు. దేశంలో కులం,మతం ,భాష పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందూ దేశం కోసం కుట్రలు పన్నుతున్నారని అన్నారు. దేశ సంపన్నులైన అంబానీ,అధానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూ ప్రజలను పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలకు ప్రజలు భలైపోయే విధంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీల్ని గాలికి వదిలి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం గ్రామ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ,గుర్రం పూర్ణ,జల్లి వెంకన్న,ఎస్కే జానీప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, మేక పోతుల శ్రీను, గణేష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# CMRF చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేసిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి...



**హుజురాబాద్, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో %జవీ=ఖీ% చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేయనున్నారు. పేద, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయన ధృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గుండేడు, కన్నూరు, భీంపల్లి, ఉప్పులపల్లి, ఉప్పల్, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్, గూడూర్, అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, గోపాలపూర్, నేరెళ్ళ, వంగపల్లి, పంగిడిపల్లి, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో చెక్కుల పంపిణీ చేసారు ప్రజల సంక్షేమం కోసం (%మీూా%) పాడి కౌశిక్ రెడ్డి ప్రజల ఇళ్ల వద్దకే సహాయం అందిస్తూ, వారి అభివృద్ధికి దోహదం చేస్తున్న ఈ కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మద్దతుగా ఇస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ లు కళ్యాణి లక్ష్మణ్ ,నవీన్ ,సింగ్లెవిందో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి ,కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్ మాజి సర్పంచ్ లు మాజి ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకట్రావు పల్లె టు పొత్తూర్ మీదుగా గన్నేరువరం బస్సు నడపాలి: అల్లూరి శ్రీనాథ్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: కరీంనగర్ డిపో మేనేజర్ కి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నుంచి వెంకట్రావుపల్లి మీదుగా పొత్తూరు – గన్నేరువరం మైలారం,ఖాసీంపేట, పారువెళ్ల, గ్రామాల మీదుగా ప్రతిరోజు సాయంత్రం 5:30 ని. మరియు రాత్రి 8:30 ని. బస్సు సర్వీస్ సౌకర్యం ఉండేది ఇట్టి సర్వీస్ గత రెండు రోజుల నుండి బందు చేయడం వల్ల ఉదయం రాత్రి పూట ఈ బస్సు నుండి జిల్లాలకు ప్రయాణం చేసే విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని, వీరందరి బాధను దృష్ట్యా తమ బాధను పరిగణంలోకి తీసుకొని ఇట్టి సర్వీసును పునర్దించాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని బిజిపి నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అన్ని గ్రామాల్లో రైతుల పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయింది. పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలనే ప్రారంభించని దుస్థితి ఉంది. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఉంది పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు , కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో.పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని,వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు 500 బోనస్ ఇవ్వాలని బిజెపి మండల పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పరశురాములు, మునిగంటి సత్తయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం సుమిత్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గూడెల్లి మల్లేశం, బండి తిరుపతి, పుల్లెల రాము,అన్నాడి రాజిరెడ్డి, బోయిని దేవరాజు, జీల తిరుపతి,గడ్డం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి... కానీ వడ్లు వద్దు

- 15 రోజుల నుంచి గింజ వడ్లు కొనలేదు
- మద్దతు ధర బోనస్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...
- రైతుల కష్టానికి కనీసం న్యాయం చేయని రేవంత్ సర్కార్



**హుజురాబాద్ నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కమలాపూర్ మండలంలో మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. “కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి, మిల్లులు, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు చేసి, ప్రతి గింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు. కానీ, రేవంత్ సర్కార్ వచ్చి నెలరోజులైనా ఇప్పటివరకు వడ్లు కొనడం లేదు,” అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు వద్దుకోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా, రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారు. “ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలుపై ఒక్కరోజైనా రివ్యూ చేపట్టారా?” అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రైతుల ఓట్లు కావాలని మాత్రమే కాకుండా, వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులురాష్ట్రంలో మక్కలను కొనుగోలు చేసే కేంద్రాలు లేవని, పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “7,521 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం 5000 రూపాయలకు అమ్ముకుంటున్నారు. పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులను తీవ్ర కష్టాల్లోకి నెట్టింది,” అని కౌశిక్ రెడ్డి అన్నారు.కేసీఆర్ రైతులకు నిజమైన సేవకుడుకరోనా సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిన విషయాన్ని గుర్తుచేసి, “కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు ఆపారు కానీ, రైతుబంధు ఆపలేదు. పది సంవత్సరాల పాలనలో 11 సార్లు రైతులకు రూ. 72,815 కోట్ల రైతుబంధు అందించారు,” అని అన్నారు. కౌశిక్ రెడ్డి, “రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు వంటి చిన్న సహాయం కూడా చేయడానికి రేవంత్ రెడ్డికి సరైన తెలివి లేదా?” అని ప్రశ్నించారు.డిమాండ్లురాజకీయ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచిపోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని కోరారు. “వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు(500) బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని నిలదీస్తాం,” అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగ్లెవిందో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్ మెండు రమేష్ మాట్లా వెంకటేశ్వర్లు కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు ఇతర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన బెజ్జెంక్కి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని పారువెల్ల, ఖాసింపేట, పీచుపల్లి చీమలకుంటపల్లె, గోపాల్ పూర్, హనుమాజిపల్లి, మైలారం,సాంబయ్యపల్లి, యాస్వాడ, చాకలివానిపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ప్రారంభించారు, ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ అల్వాల కోటి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువెరు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు నల్ల చంద్రా రెడ్డి,వొడ్నల నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి,బుర్ర తిరుపతి గౌడ్,దుడ్డు మల్లేశం, రవీందర్ రెడ్డి,చంద్రా రెడ్డి, ఆంజనేయులు, రాములు, అయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, రైతులు, సెంటర్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 8న మంచిర్యాలజిల్లాలో సైన్స్ ఫెయిర్, యువజనోత్సవాలు ప్రారంభం

**- జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాలజిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గం౹౹ల నుండి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 15–29 సం?ల మధ్య వయస్సు గల బాలబాలికలు, యువతీ, యువకులు వివిధ విభాగాలలో పాల్గొనవచ్చని, వయస్సు ధృవీకరణ కొరకు ఆధార్ కార్డు, మెమో నకలు,ప్రతులతో హాజరు కావాలని తెలిపారు. యువజోనత్సవాలలో గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డాన్స్, సోలో ఫోక్ సాంగ్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, హాండ్ రైటింగ్, టెక్స్టైల్స్, ఆగ్రో ప్రోడక్స్, పొయట్రీ, థమటిక్ ఇతర అంశాలు, సైన్స్ ఫెయిర్లో సైన్స్ మేళా పోటీలు, ఇన్వెన్షన్స్ ఇన్ సైన్స్ (గ్రూప్,వ్యక్తిగతం), సోలార్, డాచ్స్ (గ్రూప్, వ్యక్తిగతం) ఇతర అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి మండలం నుండి 4 బృందాలు పాల్గొనవచ్చని తెలిపారు. యువజనోత్సవాలలో పాల్గొను వారు 9963539234, 9849550200లలో సంప్రదించవచ్చని, జిల్లాలోని బాలబాలికలు, యువతీ, యువకులు, జిల్లా కళాకారులు ఈ పోటీలకు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

# ధ్రువపత్రాలు లేని వాహనాలు సీజ్ చేయాలి



**చిట్యాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ సెంటర్లో చిట్యాల సిఐ ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించి, వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, నాకాబంది కి ముందు చిట్యాల పోలీస్ మరియు మొగులపల్లి పోలీసులకి వాహన తనిఖీ నిర్వహించే సమయంలో తీసుకోవలసిన మేలుకోల గురించి చెప్పి ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలనితెలిపారు, ఇందులో భాగంగా ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు సరైన ధృవపత్రాలు లేని పది వాహనాల మీద చలానాలు విధించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్, మొగులపల్లి ఎస్సై అశోక్, చిట్యాల సెకండ్ ఎస్ఐ ఎండి శాఖ చిట్యాల సిబ్బంది మరియు మొగులపల్లి సిబ్బంది పాల్గొన్నారు

# రైతులు గాలికుంటు టీకా నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ సురేందర్



**గన్నేరువరం, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని చొక్కారావు పల్లె గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకా క్యాంపు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి డాక్టర్ సురేందర్ రెడ్డి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అభిషేక్ రెడ్డి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ విజయ భాస్కర్, హాజరై మాట్లాడారు. గాలికుంటు వ్యాధి రావడం వలన పశువులు తీవ్ర అస్వస్థకు గురి అవుతాయని నోటిలో పుండ్లు కాళ్లు లో పుల్లు ఏర్పడి పాల దిగుబడి తగ్గి పశు వులు ప్రాణాపాయ స్థితికి చేరుతాయని, గాలికుంటు వ్యాధి రాకుండా ఉండడానికి గాలికుంటు టీకాను ఆవులకు,గేదెలకు వేయించాలని రైతులు గాలికుంటు టీకా నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముస్కు కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, అటెండర్ దేవరాజు, అజయ్, గోపాలమిత్ర సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- తహసీల్దార్‌ను కోరిన బీజేపీ నాయకులు**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోవరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు డిమాండ్ చేసారు.వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. వరి కోతలు మొదలయ్యి నెల రోజులవుతున్నా కూడా ఇంకా కేంద్రాల వారిగా రైస్ మిల్లులను అలాట్ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుందని వినతిపత్రం లో పేర్కొన్నారు.కేవలం ఫొటోలకు పోజులిచ్చే వరకు మాత్రమే కేంద్రాలను ప్రారంభం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి,సరైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,దేవ వినోద్ రెడ్డి,ముంజం రమేష్ తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.



# 'అప్పుడు కేసీఆర్, ఇప్పుడు ఏఆర్ఆర్ ఇద్దరు ఇద్దరే మళ్ళీ సమగ్ర కుటుంబ సర్వే.

• సమగ్ర కుటుంబ సర్వే" సొమ్మును కేసీఆర్ నుండి రికవరీ చేసే దమ్ముందా • అసలు సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైంది • కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు • మళ్లీ కులగణన పేరుతో హడావుడి ఎందుకు

• కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ విదేశాల్లో ఉన్న ప్రజలను ఉన్న ఫలంగా రప్పించి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సమగ్ర కుటుంబ సర్వేలో కులం, మతం, ఆదాయం, ఆస్తిపాస్తుల వివరాలన్నీ నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. "ఎన్నేళ్లు ఉన్నా కులమైతే మారదు కదా? మళ్లీ కులగణన పేరుతో ఈ హడావుడి ఎందుకు? అసలు సమగ్ర కుటుంబ సర్వే నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో సమాధానం చెప్పాలి"అని డిమాండ్ చేశారు. ఒకవేళ కుటుంబ సర్వే నివేదిక పేరుతో వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని, కాంగ్రెస్ కు దమ్ముంటే కేసీఆర్ కుటుంబం నుండి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని సవాల్ చేశారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక గ్రామ దేవత పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి బోట్ సేవలను ప్రారంభించారు. కలెక్టర్ తోపాటు స్వయంగా బోట్ లో వెళ్లి దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బోట్ సేవలు అందుబాటులోకి రావడంవల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. అందరూ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ దత్తాత్రేయ స్వామి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొనే అవకాశం లభించిందన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణివల్ల రైతులు రోడ్లపై వడ్ల రాశులు పోసి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుల గణనపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ తనదైన శైలిలో స్పందించారు. కేసీఆర్ హయాంలో 'సమగ్ర కుటుంబ సర్వే' చేయించారు. దేశవిదేశాల్లో ఉన్న తెలంగాణ వాసులందరినీ రాష్ట్రానికి రప్పించారు. సమగ్ర కుటుంబ సర్వేలో పేర్లు లేకపోతే తెలంగాణ వాళ్లే కాకుండా పోతున్నారని బెదరిస్తే. అమెరికా, లండన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసులంతా ఉన్న ఫలంగా రాష్ట్రానికి వచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అందించారు. అందులోనే కులం, మతం, ఆదాయంసహా ఆస్తిపాస్తుల వివరాలిచ్చారు. కులమైతే మారదు కదా... మరి ఆ నివేదికను ఎందుకు బయటపెట్టలేదు వందల కోట్ల ఖర్చు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టి చేసిన ఆ సర్వే నివేదిక ఏమైంది ఈ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు ఒకవేళ ఆ వివరాలు లేకపోతే... దానికోసం ఖర్చుపెట్టిన సొమ్మును కేసీఆర్ కుటుంబం నుండి రికవరీ చేయించాలి. ఆ దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా సమాధానం చెప్పాలి.

# రైతుల పంట కొనుగోళ్ల కోసం కదం తొక్కిన బిజెపి...

• జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన, వినతి పత్రాల సమర్పణ • కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది.. • వడ్ల కల్లాల వద్ద రైతులు నెల రోజులుగా నిద్ర లేకుండా కావాలా ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది • రైతు భరోసా, రుణమాఫీ, పంట బోనస్‌ల అంశంలో ఇప్పుడు కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ రైతన్నలను గోసపెడుతుంది..

• బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతుల పంట (వడ్లను) తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ లకు వినతిపత్రాలు సమర్పించింది. కరీంనగర్ రూరల్ బిజెపి శాఖ అధ్యక్షులు మాడి శెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టరేట్ సముదాయంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన నిరసన , వినతిపత్ర సమర్పణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ కాంగ్రెస్ సర్కార్.. నెలరోజులైన వడ్లు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుందనీ, ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, నెల రోజులుగా వడ్ల కల్లాల దగ్గరే కంటికి నిద్ర లేకుండా కావాలి కాస్తుంటే ప్రభుత్వం పంట కొనుగోలు చేయకుండా మొద్దు నిద్రలో ఉందన్నారు. ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాలలో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పంట కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల బాధలు, కష్టాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. అలాగేజిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. రైతు పంట పండించడానికి కష్టపడాలి, నేడు అమ్ముకోవడానికి కూడా కష్టపడాలనే స్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి తీసుకువచ్చిందని ఆయన మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారన్నారు. అధికారంలోకి రావడానికిరైతుల ఓట్లు కావాలి కానీ, రైతుల వడ్లు పట్టవు అన్నట్టు రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందన్నారు. ఓట్లు అధికారం కోసం ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదు..? కనీసం పంట కొనుగోళ్లపై రివ్యూ మీటింగ్ ఎప్పుడైనా చేశారా..? ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకిగా మారి రైతాంగాన్ని గోసపెడుతుందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని,వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదనీ, విధివిధానాలంటూ రైతు భరోసా ఎగ్గొట్టిందని, పంట బోనస్ రూపాయలు 500 పై మాట మార్చిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసి, రైతుల పోట్ట కొట్టిందన్నారు. పంట కొనుగోలు ప్రభుత్వం చేపట్టకపోవడంతో చాలా మంది రైతులు దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు.రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, ఇచ్చే తెలివి కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పంట కొనుగోళ్ల విషయంలో మొద్దు నిద్రను వీడి వడ్లను తక్షణం కొనుగోలు చేయాలని, పంటలపై ఎలాంటి ఆంక్షలు, కొర్రీలు పెట్టకుండా మద్దతు ధర తో పాటు రూ . 500 బోనస్ ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో . సి. హెచ్ .రాజు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ రూరల్ బీజేపీ మండల అధ్యక్షులు,టౌన్ టు కన్వీనర్ గుంజేటి శివకుమార్ , కరీంనగర్ జిల్లా మండల బిజెపి నాయకులు పుప్పాల రఘు,పాశం తిరుపతి,తణుకు సాయి కృష్ణ , పురం హరి ,దేవేందర్, జంగలపల్లి కుమార్, శ్రీనివాస్ యువ క్రాంతి, ఆడిచర్ల రాజు,సత్యం, నారాయణ, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి,ప్రవీణ్,సునీల్, సంజీవ్, పునిందర్, రమేష్,వినయ్,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమారెటర్లకు శిక్షణ

• మండల ప్రత్యేక అధికారి రామాంజనేయ చారి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పై సర్వే చేపట్టవలసిన ఎన్యుమారెటర్ లకు ఈరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామాంజనేయ చారి, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై ఎన్యుమారెటర్లు ఎలాంటి వివాదాలకు తవు లేకుండా అంశాల ఆధారంగా సర్వే చేయాలని సూచించారుఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ ఈ నరేందర్, ఎం పీ డీ ఓ డి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ ఎన్ శ్రీధర్, సూపర్వైజర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఐకేపీ సీ సి లు అంగన్వాడీ కార్యకర్తలు, ఎఫ్ ఏ లు, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష ఎందుకు...?

• దళిత నాయకులను ఫ్లెక్సీలలో పోటోలకు దూరం..

**చిట్యాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** దళితులపై వివక్ష చూపుతున్న ఉన్నత వర్గాలకు చెందిన రాజకీయ నాయకులు మనుషులమని మరిచి దళితులను ఎదగనీయకుండా నొక్కి పెడుతున్నారు ఎంతో అభివృద్ధి చెందుతున్న దళితులపై వివక్ష పెడుతున్నారు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారులో బాలమురుగన్ కాటన్ ఇండస్ట్రీస్ కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభోత్సవానికి వచ్చేయుచున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు దళిత నాయకుల ఫోటోలు లేకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. మండలం నుండి జిల్లా నాయకుడు ఫోటో ఎస్సీ సెల్ అధ్యక్షుని ఫోటో మండల కేంద్రంలోని సిసిఎల్ నాయకుల ఫోటోలు లేకపోవడం వారిని పూర్తిగా అవమానించినది వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రత్యేక టీం ఏర్పాటు చేసి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు...



**కరీంనగర్ టౌన్, నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** గత నెల 27వ తేదీ రోజున రెండున్నర సంసత్సరాల బాలున్ని కిడ్నాప్ చేశారని బాలుని తల్లి షేక్ రేనా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఒకటవ(1)టౌన్ సీఐ బిల్లా కోటేశ్వర్, నిందితులను పట్టుకునేందుకు ఎస్సై రాజన్న, కానిస్టేబుల్ కుమార్, భషీర్ ఆద్వర్యం లో ప్రత్యేక టీం ఏర్పాటు చేయగా నిందితులను సోమవారము రోజున పట్టుకొని, రిమాండుకు తరలించినారు. దాసరి స్వరూప, సరోజన చాకలి వాడ కరీంనగర్, మోతె కృష్ణ అను వారు బాలుణ్ణి తల్లి వద్ద నుండి కిడ్నప్ చేసి సాధనావేణి, బొజ్జ లలియా, లతా మరియు సాధనావేణి రమేష్ అను దంపతులకు 50,000/- రూపాయాలకు అమ్మినారు. ఈ రోజు తేదీ: నవంబర్ 4న దాసరి స్వరూప, సరోజన చాకలి వాడ కరీంనగర్ మరియు, సాధనావేణి, బొజ్జ లలియా, లతా మరియు సాధనావేణి రమేష్ సవారాన్ స్ట్రీట్, కరీంనగర్ అను దంపతులను అరెస్ట్ చేసి కిడ్నప్ అయినా బాలున్ని రక్షించి పిల్లల సంక్షేమ కమిటీ వారికి అప్పగించనైనది. ఈ కేసులో మోతె కృష్ణ పరారీ లో ఉన్నాడు పోలీసులు విచారణ చేస్తున్నారు.

## నూతన ఫెర్టిలైజర్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలం, శివుని పల్లి గ్రామంలో నూతన వరలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో మందులు, పురుగు మందులను సకాలంలో అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మికి ఆర్థిక చేయూతను అందిస్తున్న మిత్ర బృందం



**టేకుమట్ల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవితల చిన్న కూతురు అయిన మహాలక్ష్మి కాలేయ సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని రెయిన్బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని సమాచారము తెలుసుకొని 1992౩93 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న తోటి మిత్రుడు రమేష్ యొక్క స్నేహితులము అయిన మేము అందరం కలసి ఆసుపత్రికి వెళ్లి ఒక లక్ష 20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. మా తో పాటు పదవ తరగతి పూర్తి చేసుకుని అమెరికాలో స్థిరపడినటువంటి పచ్చిక తిరుమలరెడ్డి పాప యొక్క పరిస్థితిని వివరించగా వెంటనే స్పందించి 40 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా పంపించాడు ఆర్థిక చేయూత తో పాటు మహాలక్ష్మి కుటుంబానికి మేము తోడుగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది . ఆస్పత్రికి కారుకూరి నారాయణ గాదం రమేష్ అప్పం మధునయ్య చింతల కుమారస్వామి మాట్ల రవి కట్కూరి రజిత వెళ్లి వారికి ధైర్యం కల్పించడం జరిగింది మహాలక్ష్మి చికిత్స నిమిత్తము ఆర్థిక చేయూతనందించిన స్నేహితుల వివరాలు. 1. పచ్చిక తిరుమల్ రెడ్డి 40000 2. కారుకూరి నారాయణ 5000 3. కట్కూరి రజిత 50004. కట్కూరి స్వరూప 5000 5. పెర్కారి సుభాష్ 50006. గాదంరామచందర్30007. అప్పం మధు నయా 2000 8. మారెపల్లి నరసయ్య 2000 9. చింతల కుమారస్వామి 2000 10. వేముల సాంబయ్య 2000 11. బింగి రామస్వామి 2000 12. బొజ్జ పెల్లి రమేషు 2000 13. జొన్నల ప్రమీల 2000 14. చేరాల శ్రీను 2000 15. చకిలం విజయ 2000 16. పెర్కారి మంజుల 2000 17. కట్కోజ్వల రాజేంద్ర చారి 2000 18. మాదాసు శ్రీవిద్య 2000 19. మరెడ్డి శ్రీలత 2000 20. కర్రె రాజేందర్ 2000 21. గాదం రమేష్ 2000 22. యాంసాని శశిధర్ 2000 23. గంధం స్వరూప 2000 24. మాట్లరవీందర్ 2000 25. వేముల చంద్రయ్య 2000 26. ఆది ఉమా దేవి 2000 27. కట్కూరి సుజాత 2000 28. కట్కోజ్వల భాగ్యలక్ష్మి 2000 29. కాటం సదానందం 2000

# డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాల ముగింపు సభ

● ముఖ్య అతిథి ఎంఎల్ఏ బండారు లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాగిరి జిల్లా,నవంబర్ 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్,కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాల సభ జరిగింది, అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలు గా ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారు లక్ష్మారెడ్డి, ప్రత్యేక అతిథిగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్, అలాగే కమలా నగర్ వెల్ఫేర్ అసోస్యోషన్ అధ్యక్షులు రాఘవ రెడ్డి,హాజరై డాక్టర్ ఎస్ రావు గారి చిత్రపటానికి పూలను అర్పించారు. అలాగే ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు శ్యామ్ లు ఏ ఎస్ రావు చిత్ర పఠానికి పూలు అర్పించరు,స్ఫూర్తి గ్రూపు నాయకులు రుక్కయ్య ప్రారంభ గీతంగా దేశభక్తి గీతం ఆలపించాగా మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి డాక్టర్ ఏఎస్ రావు గారిపై తను రాసి పాటను పాడి వినిపించారు. మొదటగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ రావు కడు పేదరికం అనుభవించి ఉన్నత చదువులు చదివారని అన్నారు. చివరకు అమెరికాలో విద్యను అభ్యసించి భారతదేశాని వచ్చి దేశ స్వావలంబన కొరకు పనిచేసారని చెప్పారు. అలాగే మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడ్డారని, శాస్త్రీయ దృక్పథంతో అందరినీ జీవించాలని కోరారు అని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతు డాక్టర్ ఏఎస్ రావు ఏర్పరిచిన ఈసీఐఎల్ వల్లనే ఈ ప్రాంతం అభివృద్ధి అయిందని అన్నారు. అంతేకాకుండా మన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి డాక్టర్ ఎస్ రావు గారి అడుగుజాడల్లో నడుస్తున్నారని పేదలకు, పేద పిల్లలకు ఎంతో సహాయం చేస్తున్నారని చెప్పారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఈ చుట్టుపక్కల ఉన్న అన్ని పరిశ్రమలకు, ప్రజానీకానికి మేలు జరిగిందంటే ఏ ఎస్ రావు చలవే అని అన్నారు. కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతు స్ఫూర్తి గ్రూపు మరియు ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యాక్రమలు చేస్తుందని వాటిలో నేను కూడా చాలా సార్లు భాగస్వామ్యం అయ్యానని అన్నారు. ముఖ్య అతిథి ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతు విజ్ఞానోత్సవాలు జయప్రదం అయ్యాయని, దాంట్లో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి అభినందనలు చెప్పారు, తను మొదట నుండి పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. మీలో ఎవరైనా మంచి ర్యాంకులు తెచ్చుకొని పై చదువులు చదవడానికి ఇబ్బంది పడినట్లు అయితే వారికి నేను పూర్తిగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు అంతేకాకుండా పేదలకి వైద్య సహకారం కావాలన్నా దానికి పూర్తిగా నేను సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. డాక్టర్ ఎస్ రావు గారిపై తీసిన బయోపిక్ విజయవంతమైనందుకు అభినందనలు చెప్పారు. విద్యార్థులకు పోటీలు పెట్టటం వారికి బహుమతులు ప్రధానం చేయటం ఎంతో ఆనందం కలిగించిందని చెప్పారు. అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 20 నుండి నవంబర్ 4వ తేదీ వరకు విజ్ఞాన ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఇందులో 20 నివాస ప్రాంతాలలో, పది విద్యాసంస్థలలో దాదాపు 3,000 మంది భాగస్వామ్యంతో 35 ప్రదర్శనలు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇది కొనసాగిస్తామని చెప్పారు. మహా మనిషి ఎస్ రావు డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ సినిమాకు ఇంటర్నేషనల్ ఫీలిం ఫెస్టివల్ ఒరిస్సా వారిచే ఉత్తమ బయోపిక్ గా అవార్డును సాధించడం జరిగింది అక్టోబర్ 17వ తేదీన భువనేశ్వర్ వెళ్లి స్వీకరించడం కూడా జరిగిందని చెప్పారు. అనంతరం వివిధ విద్యా సంస్థల్లో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పై జరిగిన వ్యాసరచన పోటీలో విజేతలకు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష రెడ్డి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. హాజరైన అతిథులకు విజ్ఞానోత్సవాల నిర్వహణ కమిటీ చేనేత వస్త్రాలతో గౌరవించడం జరిగింది. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కూడా అతిథిలకు చేనేత వస్త్రాలతో సత్కరించారు. హాజరైన విద్యార్థుల ందరికీ శతవసంతాల నవ యువ కుడు రామ్ శెట్టి రోశయ్య రచించిన పుస్తకాలను అందించడం జరిగింది. డాక్టర్ ఏ ఎస్ రావు విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జి శివరామకృష్ణ వందన సమ ర్పణ చేశారు. శ్రీమన్నారాయణ, సిహెచ్ లీలావతి, గిరీష్, రహీం, గగన్ కుమార్, నారాయణ రావు, జి శివరామకృష్ణ, రుక్కయ్య, శారద వివిధ విద్యాసంస్థల్లో నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది











**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 4 (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జఫర్ గడ్ మండలం కూనూరు గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో, జఫర్ గడ్ మండలం తీగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, కష్టపడి పంట పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు రూ. 2320, సాధారణ వడ్లకు రూ. 2300, సన్న వడ్లకు రూ. 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ బ్యాంకుల్లో అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు. డిసెంబర్ నెలలో మొత్తం 42 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని స్పష్టం చేశారు. పసలేని, పనిచేయని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

● మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి ● తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుంది ● వరంగల్ ఎంపీ కడియం డా. కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ చట్టపరంగా అమలయ్యేందుకు రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందని ఎంపీ డా.కడియం కావ్య, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారంభీమారం కే ఎల్ న్ కన్వెన్షన్ లో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాజ్యాంగం పై అసమంజసమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అన్ని తీసేసి పిల్లల భవిష్యత్తు లేకుండా చేయాలని చూస్తే ఉద్యమిస్తామని అన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేస్తామని శాసనసభా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎస్సీ వర్గీకరణ పై చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. వర్గీకరణ పై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియచేశారు. సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం గెలిచిందని, రానున్న భవిష్యత్తు రోజులు దృష్టిలో పెట్టుకుని మాదిగ సోదరులు సంయమనంతో ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుతో ఉద్యోగ విద్యారంగాల్లో సమన్యాయం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. అందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అందుకు మనమందరం ఐక్యంగా ఉండి సాధించుకోవాలని చెప్పారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు 30 సంవత్సరాలుగా కట్టుబడి ఉద్యమించానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఉన్న షెడ్యూల్ కులాలకు సంబంధించిన వివిధ కులాలకు సంబంధించిన రిప్రజెంటేషన్ సైంటిఫిక్ గా, అతేంటిక్ గా ఉండాలని ఆ డేటా ఆధారంగానే వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ డేటా కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వేసిందని త్వరలోనే కమిషన్ రిపోర్ట్ వస్తుందని చెప్పారు. కమిషన్ రిపోర్ట్ రాగానే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ పట్ల మందకృష్ణ మాదిగ గారికి ఎంత చిత్తశుద్ధి ఉందో, కడియం శ్రీహరి గారికి ఎంత చిత్త శుద్ధి ఉందో, సీఎం రేవంత్ రెడ్డి కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారని వెల్లడించారు. గత బిఆర్ఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నాటినుండి కేంద్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలకు ఎందుకు మార్గదర్శకాలు విడుదల చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పలు గ్రామాలకు చెందిన 49 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులు చెక్కుల పంపిణీ చేశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ హేమ. మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం. జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కిరాల మధు వంశీకృష్ణ. సీనియర్ నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి. పులి తిరుపతిరెడ్డి. ఆరెపల్లి మల్లయ్య . పుల్లూరి సతీష్ .టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య.. అల్లకోండ కుమార్. బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. కాశిరెడ్డి రత్నాకర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ దెబ్బేట అనీలు .గోపగాని శివ. చిలకల రాయకోమురు .గంగాధర్ రవీందర్. దెబ్బేట రవీ. బుర్ర మల్లేష్ గౌడ్. అల్లం రాజు. చిలుముల రాజమౌళి. ఆరేపల్లి నరసింహా రాములు. అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల ప్రజావాణికి 22 ఫిర్యాదులు



**జగిత్యాల టౌన్ నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు వచ్చినట్టుకలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులనుసంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హనుమంత రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## బాలల పరిరక్షణపై అవగాహన

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు అనుమండ్ల శోభారాణి

**రామడుగు,నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వెధిరలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు అనుమండ్ల శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బాలలు ఎదుర్కొంటున్నఅనేకసమస్యలనువివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు బాలలు ఎలా స్పందించే విషయంపై చాలా చక్కగా వివరించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ధనలక్ష్మి మాట్లాడుతూబాలల హక్కులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములోజిల్లా విద్యాధికారిజనార్ధన్ రావు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శేఖర్ చైల్డ్ డెవలప్ మెంట్ అధికారికృపారాణి సమగ్ర బాలల పరిరక్షణ అధికారి కవితాదేవి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.





## నీటి కోసం వానరం పాట్లు

**ములుగు జిల్లా, నవంబర్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి మండలంలోని తాడ్వాయి మేడారం రోడ్డు లో కామారం రోడ్డు సమీపానగల బోరింగ్ (హ్యాండ్ పంపు) వద్ద వానరం తాగునీటి కోసం తండ్లాడుతుంది పిసి డబ్ల్యూ న్యూస్ కెమెరాకు చిక్కి క్లిక్కుమనిపించింది.

## జామ మజీద్ అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధులు 35 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలలోని జామా మజీద్ అభివృద్ధి పనులకు గతంలో ఎస్డిఎఫ్ నిదులు 35 లక్షలు నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కృషితో నేడు 14 లక్షల ఎస్డిఎఫ్ స్పాట్ బిల్ చెక్కును జామా మజీద్ వద్ద మజీద్ కమిటీ సభ్యులకు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ మజీద్ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అబ్దుల్ ఖాదర్ ముజాహీద్, అడువాల లక్ష్మణ్, మైనార్టీనాయకులు,మజీద్ కమిటీ సభ్యులుతదితరులుపాల్గొన్నారు.

## నేనున్నానని... మీకేం కాదని....!

- సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా
- రూ.లక్ష ఆర్థికసాయం
- భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ



**ఖమ్మం,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీని... తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పనిచేసిన కార్యకర్త చింతల సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రూ. లక్షను ఆర్థికసాయంగా అందించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె పిల్లల భవిష్యత్తు తాము చూసుకుంటామని వారిరువురు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి శానిటైజర్ బట్టలు దుప్పట్లు పంపిణీ

**భూపాలపల్లి,నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు సోమవారం భూ పాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్రాంచి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి శానిటేషన్ దుస్తులు, దుప్పట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.



## సైబర్ నేరగాళ్ల మాయలో పడకండి

**● పదవి విరమణ పొందిన - ప్రభుత్వ ఉద్యోగులకు సలహాలు సూచనలు ఇచ్చిన తొర్రూర్ ఎస్సై**



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్గా తీసుకొని సైబర్ నేరగాళ్లు చాకచక్యంగా వాళ్ళ మాయమాటలతో మభ్యపెట్టి వారి దగ్గర ఉన్న సొమ్మును కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో పై అధికారుల ఆదేశాల మేరకు పదవి విరమణ ప్రభుత్వ ఉద్యోగులకు తొర్రూర్ ఎస్సై ఉపేందర్ వారికి సలహాలు సూచనలు అందించారు. గతంలో కొన్ని ప్రాంతాలలో జరిగిన సంఘటనలను వారికి తెలియపరిచారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ సొమ్మును కా చేస్తున్నారని అలాంటి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వారికి చక్కని సూచనలు అందించారు. ఇదే కాకుండా వృద్ధులైన తల్లిదండ్రులను టార్గెట్ చేసుకొని కొందరు వారి పిల్లలు కూడా డబ్బుల కొరకు హింసలు పెట్టడమే కాకుండా వారి వద్ద ఉండే బ్యాంకు ఖాతా బుక్కులు ఏటీఎం కార్డులు పిల్లలు స్వాధీనం చేసుకొని కొన్ని డబ్బులు ఇస్తేనే వాటిని ఇస్తామని బెదిరించే తనయులు లేకపోలేదు అని అన్నారు. ఎవరికైనా సైబర్ నేరగాళ్లు కాకచక్యంగా మీ దగ్గర ఉన్న డబ్బుల ఖాతాల నుండి మాయం చేస్తే వెంటనే 1930 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఫైబర్ నేరగాళ్ల విషయంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు సమాచారం అందిస్తామని పేర్కొన్నారు .. ఈ సమావేశం ఇట్టే సోమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు . పదవి విరమణ పొందిన ఉద్యోగులు కూడా వారి బాధలను కొన్నిటిని ఎస్ఐ ఉపేందర్ కు విన్నవించారు. ఇంత చక్కటి సమాచారాన్ని అందించిన పోలీస్ అధికారులకు పదవి విరమణ ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

## వైద్య సేవలు,పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల నియోజకవర్గంలో 33 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు అయ్యాయని, 20 ఆరోగ్య ఉప కేంద్రలకు భవనాలకు నిదులు కూడా మంజూరు కాగా భవన నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని,పంచాయతీ అధికారులతో ఫోన్ లో మాట్లాడి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్య ఉప కేంద్రభవనాలనుఅందుబాటులోకి తీసుకురావడంలో చొరవ తీసుకోవాలని అన్నారు.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సైతం ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులతో సమీక్షలో తెలిపారు.జగిత్యాల నియోజకవర్గం లో పేదలకు నాన్యమైన వైద్య సేవలు అందించడం ప్రజా ప్రతినిదులు అధికారుల భాధ్యత అని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో DMHO సమీయొద్దిన్,జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్,వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ (సవరణ) బిల్లు 2024పై జెఐహెచ్ ప్రతినిధి బృందం జెపిసితో సమావేశమైంది





**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** జమాత్ ఎ ఇస్లామీ హింద్ వైస్ ప్రెసిడెంట్ మాలిక్ మోటాసిమ్ ఖాన్ నేతృత్వంలోని సెంట్రల్ డెలిగేషన్ 4 నవంబర్ 2024న వక్ఫ్ (సవరణ) బిల్లు 2024పై జేపిసితో సమావేశమైంది. ప్రతినిధి బృందం గౌరవనీయ కమిటీ సభ్యులకు వివరణాత్మక ప్రాతినిధ్యాన్ని అందించింది మరియు ప్రతిపాదిత బిల్లులోని కీలక సమస్యలు మరియు సమస్యలను హైలైట్ చేసింది. జెఐహెచ్ వైస్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్. సలీం ఇంజనీర్, జాతీయ కార్యదర్శులు ఎండీ. అబ్దుర్ రఫీక్, రహ్మతున్నీసా ఎ, అసిస్టెంట్. కార్యదర్శి ఇనామ్ ఉర్ రెహ్మాన్, కార్యకర్త మరియు ఓబీసీ నాయకుడు అన్సారీ షబ్బీర్ అహ్మద్, అడ్వయి. నిజాం పాషా మరియు అడ్వా. జెబా ఖైర్ ప్రతినిధి బృందంలో భాగంగా ఉన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియలో పొరపాట్లు తావు లేకుండా చూడాలి: అదరపు కలెక్టర్...



**భూపాలపల్లి, నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబూరావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సిపిఓ సర్వే పై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. సర్వే విధులు కేటాయించిన ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే నిర్వహణలో ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సర్వేలో 10 మంది ఎన్యూమరేటర్లకు పర్యవేక్షణకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల నోడల్ అధికారి, కోర్ టీము, జిల్లా నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్ తో గణన చేయాలని తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును నియమించామని పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## టి పిసిసి మీడియా, కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ హన్మకొండ జిల్లా కన్వినర్గా కేతిడి దీపక్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ 59 వ డివిజన్ కు చెందినా కేతిడి దీపక్ రెడ్డి ని టి పిసిసి మీడియా,కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ హన్మకొండ జిల్లా కన్వినర్ గా నియమిస్తూ టి పిసిసి మీడియా ,కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ సామా రాం మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారి చేసారు. ఈ నియామకపు పత్రాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా దీపక్ రెడ్డి అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్న నన్ను ను నా సేవలు గుర్తించి నన్ను టి పిసిసి మీడియా, కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ హన్మకొండ జిల్లా కన్వినర్ గా నియమించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వములో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం నా వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కేతిడి దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. హన్మకొండ జిల్లా కన్వినర్ గా నియమించినందుకు నా నియామకానికి సహక రించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, టిపిసిసి మీడియా %డ% కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ సామా రాం మోహన్ రెడ్డి కి టిపిసిసి మీడియా ,కమ్యూనికేషన్ సెక్రెటరీ గీత అయినాల కి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు ఋణాల పంపిణి ప్రారంభం

**● నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారదాదేవి**





**నర్సంపేట ప్రతినిది, 04(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజక వర్గంలో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన రైతులకు ఋణాల పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గత పన్నెండు సంవత్సరాలనుండి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయలేదని ఇప్పుడు పదకొండు వందల మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి కావలసిన నిధులు ఇచ్చామనీ జిల్లా సహకార అధికారి పర్యవేక్షణలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి పైరవీలు లేకుండా ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతామనీ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన శాసనసభ్యులు దొంతి రైతులు పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పంటలను అమ్ముకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు చెన్నారావుపేట పాత సొసైటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవితో కలిసి ప్రారంభించి మాట్లాడారు రైతులు పంటలను మార్కెట్ కి తెచ్చే సమయంలో పంటలను ఆరబెట్టి తేవడం వల్ల ఎక్కువ ధర వస్తుంది కావున పత్తి,వరి పంటలను తేమ లేకుండా తీసుకొనిరావాలని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో మాత్రమే రైతులు తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వేదిక సాక్షిగా.. రైతును దూషించావు.." కౌశిక్ రెడ్డి"

**● రైతును ఏం పీక్కుంటావో పీక్కో..అన్న చరిత్ర ఎవరిది..? కౌశిక్ రెడ్డిద ● మీ బిఆర్ఎస్ పాలనలో జమ్మికుంట మార్కెట్ చైర్మన్ గా దళితులను నియమించకుండా చేసి పత్తికి మద్దతు ధర దక్కకుండా రైతుల మోసం చేసింది నీవు కాదా. ● ఉద్యమకారులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ మాది తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. ● హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్. ● హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫైర్...**



**హుజురాబాద్, నవంబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ పదవిలో ఉండి రైతు వేదిక సాక్షిగా రైతు బిడ్డను ఏం పీక్కుంటావో పీక్కో అన్న మాటలు చరిత్ర లో తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని, హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. మీ పార్టీ అధికారంలో ఉన్న హయాంలోనే సివిల్ సప్లై శాఖలో అవినీతి జరిగిందని, సుమారు ప్రతి మిల్లులో ప్రభుత్వానికి బకాయి పడ్డారని అందుకే ఈసారి బకాయి చెల్లించని మిల్లులకు దాన్యం పంపేది లేదని స్పష్టం చేయడంతో మీ లాంటి వాళ్లతో చిల్లర రాజకీయాలు చేపిస్తున్నారని, రైతును రాజును చేసిన గణ చరిత్ర కాంగ్రెస్ పార్టీ దని, రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసింది మీ పార్టీ ప్రభుత్వమే నని రాజకీయ అవసరాల కోసం దిగజారి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన ఘనత కౌశిక్ రెడ్డికి దక్కుతుందని, రాష్ట్రంలోని ప్రతి ధాన్యం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని, రైతులు నీ మాటలను నమ్మి మోసపోయే స్థితిలో లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని ప్రతి రైతుకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ సన్నాలకు ఇస్తామని ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ తప్పక నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.